క్లుప్తంగా

పశువైద్య శిబిరం



శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఓదెలు, తదితరులు

మానకొండూర్: మండలంలోని అన్నారం, లక్ష్మీపూర్, దేవంపల్లి, గ్రామాల్లో జాతీయ సేవా పథకంలో భాగంగా శుక్రవారం పీవీ నర్సింహారావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ, కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ కోరుట్ల, జగిత్యాల జిల్లా, పశుసంవర్ధకశాఖ సహకారంతో పశువైద్య శిబిరాలు నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్‌రెడ్డి శిబిరాన్ని ప్రారంభించారు. పశువులకు వివిధ చికిత్సలు, పరీక్షలు చేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్లు.సాకారం, అంబిక, శ్రీనివాస్‌తో, అధ్యాపకులు పశుసంవర్ధకశాఖ వైద్యులు సుస్మిత, అరవింద్ రెడ్డి , అఖిలాశ్‌రెడ్డి పాల్గొన్నారు.

బాల్యవివాహాలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న అధికారులు

మానకొండూర్: మండలంలోని గంగిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం బాల్యవివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. బాల్యవివాహాలతో కలిగే అనర్థాలను అధికారులు వివరించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం మురళిమోహన్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అరుణ, ఐసీపీఎస్ రమేశ్, అంగన్‌వాడీ టీచర్లు శారద, ఉమా, రాజకుమారి, ఉపాధ్యాయులు, ఆశాలు పాల్గొన్నారు.

సీఎం కప్ పోటీల నిర్వహణపై సమీక్ష



సమీక్ష నిర్వహిస్తున్న అధికారులు

హుజూరాబాద్: పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఆర్డీవో రమేశ్‌బాబు అధ్యక్షతన మండల స్థాయి సీఎం కప్ పోటీల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. 7 నుంచి 9వ తేదీ వరకు అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, ఖోఖో, వాలీబాల్, యోగా పోటీలు నిర్వహించేందుకు అధికారులు ప్రణాళికలు, ఏర్పాట్లు పూర్తి చేశారు. సమావేశంలో ఎంపీడీవో సునీత, తహసీల్దార్ కనుకయ్య, ఎంఈవో శ్రీనివాస్, ఎంపీవో సతీశ్‌రావు, కమిషనర్ సమ్మయ్య, ఎస్ఐ యూసుఫ్ అహ్మద్, ఎస్‌జీఎఫ్ ఆర్గనైజింగ్ మెంబర్ సారయ్య, పీఈటీ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ



విద్యార్థులతో భోజనం చేస్తున్న ఎంఈవో

గన్నేరువరం: మండలంలోని మైలారం గ్రామ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్న భోజనాన్ని మండల విద్యాధికారి రామయ్య తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మెను ప్రకారం భోజనం వడ్డించాలని, వారానికి మూడు రోజులు కోడి గుడ్లు అందించాలని, వంట, పరిశుభ్రతలో నిర్లక్ష్యం ప్రదర్శించొద్దని సూచించారు. అనంతరం విద్యార్థుల ప్రతిభ తెలుసుకున్నారు.

బీమా చెక్కు అందజేత



చెక్కు అందిస్తున్న సంఘం సభ్యులు

తిమ్మాపూర్: తిమ్మాపూర్ ఆదిత్య పురుషుల పొదుపు సహకారం సంఘం సభ్యు డు బూర సాయికుమార్ ఇటీవల మృతిచెందగా ఆయన కుటుంబ సభ్యులకు సంఘం నుంచి రూ.11,352, అభయనిధి బీమా కింద రూ.10 వేలు, సామూహిక నిధి బీమా కింద రూ.60 వేలు మొత్తం రూ.81,362 చెక్కును శుక్రవారం అందించారు. పోరండ్ల సమితి అధ్యక్షుడు గుంటి వెంకటేశ్వర్లు, ఆదిత్య సంఘం అధ్యక్షుడు వోరుగంటి సంతోష్ రెడ్డి చెక్కు అందజేశారు. ఉపాధ్యక్షులు చిలుకూరి రాజు, పాలక వర్గ సభ్యులు మాధన వీరయ్య, శ్రీనివాస్, రామిడి జగ్గారెడ్డి, గంకిడి రమణారెడ్డి, జక్కుల రమేష్, జక్కని సతీశ్, చిలుకూరి సంపత్, కసాడి కుమార్, ఘణకుడునాయిని శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

హుజూరాబాద్: మండలంలోని శాలపల్లి–ఇందిరానగర్ గ్రామం నుంచి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను శుక్రవారం రాత్రి పట్టుకున్నామని సీఐ తిరుమల్‌గౌడ్ తెలిపారు.

అంబేడ్కర్ బాటలో నడవాలి

సాక్షి నెట్‌వర్క్: చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్ నియోజకవర్గాల్లో శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ వర్ధంతి నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు అంబేడ్కర్ విగ్రహం, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడారు. ప్రతి ఒక్కరూ అంబేడ్కర్ బాటలో నడవాలని సూచించారు. అంబేడ్కర్ ఆశయాల కోసం పాటు పడాలన్నారు. జయంతి మాదిరిగానే వర్ధంతిని కూడా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు.



చొప్పదండి పట్టణంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే సత్యం, నాయకులు



రామడుగులో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బొమ్మరవేని తిరుమల



మానకొండూర్‌లో మాజీ ఎమ్మెల్యే మోహన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీఆర్, తదితరులు



హుజూరాబాద్ పట్టణంలో నివాళి అర్పిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, తదితరులు



జమ్మికుంట: అంబేడ్కర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న విద్యుత్ ఉద్యోగులు



చిగురుమామిడి: నివాళి అర్పిస్తున్న హుస్నాబాద్ వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి



శంకరపట్నం: కేశవపట్నంలో నాయకులు..



రామడుగు: వన్నారంలో దుస్తులు పంపిణీ చేస్తున్న మాజీ ఎంపీపీ జవ్వాజీ హరీశ్

అంగన్‌వాడీల్లో శుక్రవారం సభ

రామడుగు: వన్నారం అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జవ్వాజీ హరీశ్ చిన్నారులకు దుస్తులు పంపిణీ చేశారు. అంగన్‌వాడీ టీచర్లు అర్కాల శ్రీదేవి, గజ్జెల భారతి పాల్గొన్నారు. కొక్కెరకుంట అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం సభ నిర్వహించారు. అంగన్‌వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి సూచించారు. పోషకాహార ప్రాముఖ్యత, పోషణ లోపం పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐకేపీ సీసీ రాజేశ్, అంగన్‌వాడీ టీచర్లు కనకలక్ష్మి, వసంతలక్ష్మి, అంజలి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలోని కొత్తగట్టు అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం సభ నిర్వహించారు.ఈ సూపర్‌వైజర్ కవిత, వైద్యులు శ్రావణ్, సన, అంగన్‌వాడీ టీచర్లు భారతి, విజయ పాల్గొన్నారు.

'పొల్యూషన్' తనిఖీలు

తిమ్మాపూర్: అలుగునూర్ పరిధిలోని రైస్ మిల్లులను పొల్యూషన్ బోర్డు అధికారులు శుక్రవారం సాయంత్రం తనిఖీ చేశారు. కాలుష్యంపై గ్రామస్తులు పొల్యూషన్ బోర్డుకు ఫిర్యాదు చేయగా మిల్లులను తనిఖీ చేసిన రైస్‌మిల్లుల నుంచి వచ్చే వ్యర్థాలతో గాలి, నీరు కాలుష్యమవుతోందని ప్రాథమికంగా గుర్తించారు. పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని, కాలుష్యాన్ని తగ్గించుకోవాలంటూ మిల్లుల యాజమాన్యాలకు సూచించారు.



మిల్లులను పరిశీలిస్తున్న అధికారులు

కార్యక్రమంలో పొల్యూషన్ బోర్డ్ ఈఈ భిక్షపతి, ఏఈ వీరేశం ఫిర్యాదు దారులు ఉన్నారు.

దివ్యాంగులకు క్రీడా పోటీలు



గన్నేరువరంలో దివ్యాంగుల దినోత్సవం

గన్నేరువరం: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలో శుక్రవారం దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు మండల విద్యాధికారి బహుమతులు ప్రదానం చేశారు. ఈసందర్భంగా ఎంఈవో మాట్లాడారు. తల్లిదండ్రుల పిల్లల గూర్చి కలత చెందొద్దని, వీరి సంరక్షణకు భవిత కేంద్రాలున్నాయని తెలిపారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

చొప్పదండి: ఆర్మూర్‌లో 7 నుంచి జరిగే రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ అండర్–17 సాఫ్ట్ బాల్ పోటీల్లో చొప్పదండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొననున్నారు. చింతకుంటలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని హెచ్ఎం వైద్యుల రాజిరెడ్డి తెలిపారు. హెచ్ఎం, పీడీ కృష్ణ, టీచర్లు విద్యార్థులను అభినందించారు.

గణిత ప్రతిభా పోటీలు



బహుమతులతో విద్యార్థులు, ఉపాధ్యాయులు

జమ్మికుంట: పట్టణంలోని బాలుర పాఠశాలలో గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జమ్మికుంట, ఇల్లందకుంట మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల పదో తరగతి విద్యార్థులకు శుక్రవారం గణిత ప్రతిభ పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎంఈవో హేమలత బహుమతులు అందజేశారు. గంగిశెట్టి జగదీశ్వర్, బాలుర పాఠశాల హెచ్ఎం సదానందం, టీచర్లు మర్రి అవినాష్, రాయికంటి రాజేంద్రప్రసాద్, శ్రీనివాస్‌రెడ్డి, ఆయా స్కూళ్ల టీచర్లు పాల్గొన్నారు.

క్రైం వార్తలు

బైక్‌ను ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు

గంగాధర: కరీంనగర్–జగిత్యాల ప్రధాన రహదారి మండలంలోని మధురానగర్ చౌరస్తాలో ఆర్టీసీ బస్సు బైక్‌ను ఢీకొట్టడంతో యువకుడు గాయాలపాలయ్యాడు. స్థానికులు, పోలీసుల తెలిపిన వివరాలు.. రామడుగు మండలం వెదిర గ్రామానికి చెందిన భరత్ బుల్లెట్‌పై వెళ్తుండగా మెట్‌పల్లి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఓ వాహనాన్ని తప్పించబోయి బుల్లెట్‌ను ఢీకొట్టింది. ప్రమాదంలో గాయపడిన భరత్‌ను వెంటనే ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

చిన్నారులను కాపాడిన యువకులు

శంకరపట్నం: మండలంలోని ధర్మారం గ్రామంలో శుక్రవారం బావిలో పడిన బాలుడుని ఇద్దరు యువకులు కాపాడిన సంఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. వీణవంక మండలం ఘన్ముక్కుల గ్రామానికి చెందిన ఎనిమిదేళ్ల బాలుడు ధర్మారంలోని అమ్మమ్మ ఇంటికి వచ్చాడు. గ్రామానికి చెందిన మరో బాలుడితో కలిసి ఆడుకుంటూ ఉండగా ఘన్ముక్కుల బాలుని చెప్పు బావిలో పడిపోయింది. చెప్పు కోసం దిగిన పిల్లలు నీటిలో మునిగిపోతుండగా గమనించిన ఇద్దరు యువకులు కాపాడారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

హుజూరాబాద్: పట్టణంలోని తాజ్ హోటల్ వద్ద శుక్రవారం బైక్ అదుపుతప్పడంతో యువకుడికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు.. చెంజర్లకు చెందిన శివప్రసాద్ బైక్‌పై వెళ్తుండగా అదుపుతప్పి కిందపడిపోయాడు. 108లో హుజూరాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

బైక్ దొంగ అరెస్ట్

శంకరపట్నం: మండలంలోని మొలంగూర్ క్రాస్‌రోడ్డు వద్ద శుక్రవారం పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. బైక్‌పై అనుమానాస్పదంగా వెళ్తున్న గుండె శివప్రసాద్ విచారించగా బైక్ దొంగతనం వెలుగులోకి వచ్చిందని ఎస్సై రవి తెలిపారు. గొల్లపల్లి గ్రామానికి చెందిన బాగోతం రాకేశ్ ఇంటి ముందు పార్క్ చేసిన బైక్‌ను రాజశేఖర్, శివప్రసాద్ కలిసి చోరీ చేసిన విషయం విచారణలో తేలిందన్నారు. రాజశేఖర్ పరారీలో ఉన్నాడని, శివప్రసాద్‌ను హుజూరాబాద్ కోర్టులో ప్రవేశపెట్టనున్నామని తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

గన్నేరువరం: గన్నేరువరం కేజీబీవీలో నాన్‌టీచింగ్ స్టాఫ్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని మండల విద్యాధికారి రామయ్య శుక్రవారం ప్రకటనలో తెలిపారు. స్వీపర్(డ్రై), (వెట్), వాచ్ వుమెన్(డే), (నైట్) పోస్టులకు ఏడో తరగతి, హెడ్ కుక్ పోస్టుకు పదో తరగతి, అసిస్టెంట్ కుక్ పోస్టుకు ఏడో తరగతి, అటెండర్ పోస్టుకు పదో తరగతి అర్హత ఉన్నావారు 13వ తేదీలోగా బయోడెటాతో గన్నేరువరం హైస్కూల్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. తహసీల్దార్, ఎంపీవో, మండల విద్యాధికారు కలిసి ఎంపిక చేస్తారని తెలిపారు.

నియామకం

రామడుగు: పీఆర్టీయూ టీజీ రామడుగు మండల అధ్యక్షుడిగా గజ్జెల నల్లగొండయ్య, ప్రధానకార్యదర్శిగా భూక్యా ఉమాపతి నియామకమయ్యారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గోనె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కేతిరి తిరుపతిరెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేశారు.

ఇల్లందకుంట: ఇల్లందకుంటకు చెందిన కొత్త శ్రీనివాస్‌ను బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. నియామకానికి కృషి చేసిన హోంశాఖసహాయమంత్రి బండి సంజయ్‌కుమార్, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్, జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డికి ఆనంద్‌గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

నాయకులకు సన్మానం



నాయకులను సన్మానిస్తున్న శ్రీనాథ్‌రెడ్డి

గన్నేరువరం: ఇటీవల జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేశరాజ్ అనిల్, యూత్ కాంగ్రెస్ గన్నేరువరం అధ్యక్షుడు రాపోలు నవీన్, మానకొండూర్ నియోజకవర్గ కార్యదర్శి దేశరాజ్ నవీన్ విజయం సాధించారు. మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్‌రెడ్డి శుక్రవారం వీరిని శాలువాతో సన్మానించారు. డీసీసీ కార్యదర్శి సునీల్, మాజీ సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి, వెదిరె విజయేందర్, నక్క తిరుపతి పాల్గొన్నారు.

క్రీడాకారుల ఆధ్వర్యంలో..



సంతోష్‌ను సన్మానిస్తున్న క్రీడాకారులు

శంకరపట్నం: మండలంలోని తాడికల్ గ్రామంలో శుక్రవారం టగ్‌ఆఫ్‌వార్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొరిమి సంతోష్‌ను సీనియర్ క్రీడాకారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సిద్దారెడ్డి, కరీం, జ్యోతి, జనగాం శ్రీనివాస్, మొగిళి తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచుల ఆందోళన

గంగాధర: పదవీకాలంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మండలంలోని మాజీ సర్పంచులు గంగాధర మండల పరిషత్ కార్యాలయం ఎదుట శుక్రవారం ఆందోళన చేపట్టారు. సర్పంచుల ఫోరం జేఏసీ మాజీ జిల్లా అధ్యక్షుడు జోగు లక్ష్మీరాజం(సాగర్) మాట్లాడారు. ప్రభుత్వం ఆదేశాల మేరకే గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసి అప్పులపాలయ్యామని, బిల్లులు మంజూరుకాక పలువురు సర్పంచులు ఆత్మహత్య చేసుకున్నారని, పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరచిపోయారని, బిల్లులు చెల్లించాలని అడిగితే అరెస్టులు చేస్తున్నారని, పెండింగ్ బిల్లులు విడుదల చేయకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. మాజీ సర్పంచులు మేచినేని నవీన్‌రావు, మడ్లపల్లి గంగాధర్, ఎండీ నజీర్, వేముల దామోదర్, రాసూరి మల్లేశం, నాయకులు రామిడి సురేందర్, వడ్లూరి ఆదిమల్లు, రేండ్ల శ్రీనివాస్, ఆముదాల రమణారెడ్డి, కొంకటి శంకర్, కనుకయ్య ఉన్నారు.



మానకొండూర్: మానకొండూర్ శివారులో జమ్మికుంట రోడ్డు వెంట చెట్ల కొమ్మలు రోడ్డును కమ్మేస్తున్నాయి. రోడ్డును ఆనుకొని వ్యవసాయబావులు ప్రమాదకరంగా ఉన్నాయి. బావుల చుట్టూ ఎలాంటి రక్షణ గోడలు నిర్మించకపోవడంతోపాటు సూచిక, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయలేదని వాహనదారులు, ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారులు
రాజశేఖర్, ఆర్అండ్‌బీ ఏఈ, సెల్ నం. 9440818867

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

సొంతింటి కల సాకారం చేస్తాం





జగ్గయ్యపల్లిలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణ, ఎమ్మెల్యేను సన్మానిస్తున్న పద్మశాలీలు

ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

మానకొండూర్‌రూరల్: నిరుపేదలకు సొంతింటి కల సాకారం చేస్తామని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మార్నింగ్ వాక్‌లో భాగంగా మండలంలోని జగ్గయ్యపల్లి గ్రామాన్ని శుక్రవారం సందర్శించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హులకు ఇళ్లు మంజూరు చేస్తామని, తాగునీటి అవసరాలు తీర్చేందుకు సామూహిక మంచినీటి బావి (ధర్మ బావి) నిర్మాణానికి ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అలాగే గ్రామానికి కావాల్సిన సౌకర్యాలు సమకూరుస్తామని, సమస్యలు పరిష్కరిస్తామన్నారు. శ్మశాన వాటికకు సరైన దారి లేకపోవడం అంతిమ సంస్కారాలకు ఇబ్బందులకు గురికావాల్సి వస్తోందని ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వీవో, కులసంఘాల భవనాలు, సీసీ రోడ్ల పనులను పరిశీలించారు. పార్టీ మానకొండూర్ అధ్యక్షుడు రవీంద్రాచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఓదెలు యాదవ్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ఎం.మల్లయ్య, ఆర్.తిరుమల్ రెడ్డి, కనుకం అశోక్,కొండ్ర సురేశ్, దేవేంద్ర, మడుపు ప్రవీణ్ కుమార్, రామిడి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన జంగపల్లి గ్రామస్తులు

గన్నేరువరం: శ్రీభక్త మార్కండేయ ఆలయాన్ని ఎండోమెంట్‌లో కలపాలని కోరుతూ శుక్రవారం జంగపల్లి పద్మశాలీలు తిమ్మాపూర్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కలిసి విన్నవించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు గుంటుక లింగయ్య. సభ్యులు జక్కని మురహరి, జక్కని కాళిదాసు, పిస్క నరేందర్, వెంగళ పరమేశ్, గుంటుక అంజనేయులు, చంద్రమౌళి, భూశంకర్, అశోక్, సదానందం, కేశవులు, రవి, చంద్రమౌళి పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ



హుజూరాబాద్: మండలంలోని శాలపల్లి–ఇందిరానగర్ గ్రామంలో వందరోజుల ఉపాధి హామీ పనులు పూర్తి చేసిన కూలీలకు శుక్రవారం మాజీ సర్పంచ్ కొడిగూటి శారదప్రవీణ్ ఒక్కొక్కరికి రూ.2016, ఇరవైఐదు కేజీల చొప్పున బియ్యం పంపిణీ చేశారు. ఈమేరకు ఉపాధి కూలీలు మాజీ సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

మున్సిపల్ చైర్మన్ హౌస్ అరెస్ట్

జమ్మికుంట: హైదరాబాద్‌లో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ మంత్రి కేటీఆర్‌లను కలిసేందుకు వెళ్తున్న జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావును పోలీసులు శుక్రవారం హౌజ్ అరెస్ట్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నియంతృత్వ పాలన సాగిస్తోందని ఆరోపించారు. .

నేడు పశువైద్య శిబిరం

రామడుగు: మండలంలోని వెలిచాల, దత్తోజీపల్లి గ్రామాల్లో శనివారం పీవీ నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం, పశువైద్య కళాశాల కోరుట్ల, రామడుగు పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో శనివారం మెగా పశువైద్య శిబిరాలు నిర్వహించనున్నామని మండల, వెదిర పశువైద్యాధికాలు అనిల్ రెడ్డి, మనోహర్ ప్రకటనలో తెలిపారు. శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

సైదాపూర్: విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని హుజూరాబాద్ ఎక్సైజ్ శాఖ ఎస్ఐ వినోద్‌కుమార్ అన్నారు. సైదాపూర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాంలో భాగంగా శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. డ్రగ్స్ వాడటం వల్ల భవిష్యత్ నాశనం అవుతుందని, విద్యార్థి దశలో చదువుపై దృష్టి సారించి, తల్లిదండ్రుల కలలు, ఆశయాలను నెరవేర్చాలని సూచించారు. కార్యక్రమంలో కాలేజీ అధ్యాపక బృందం, తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్‌వై గురుకుల బాట

చొప్పదండి: పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయం, రుక్మాపూర్ శివారు మోడల్ స్కూల్, కేజీబీవీల్లో మధ్యాహ్న భోజనం, మౌలిక వసతులను పరిశీలించేందుకు బీఆర్ఎస్‌వై నాయకులు గురుకుల బాట నిర్వహించారు. లోపలికి అనుమతించలేదని బీఆర్ఎస్‌వై నియోజకవర్గ ఇన్‌చార్జి బందారపు అజయ్‌కుమార్ తెలిపారు. వెంట మారం యువరాజ్, నరేశ్‌రావణ్, పొరండ్ల నితీశ్, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయండి

చిగురుమామిడి: మండల కేంద్రంలో శనివారం నిర్వహించనున్న ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్‌పార్టీ చిగురుమామిడి అధ్యక్షుడు, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో మాట్లాడారు. రాజన్నపల్లె నాగరాజేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం ర్యాలీ నిర్వహిస్తామని, మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

అన్నదాన ట్రస్టుకు విరాళం

చొప్పదండి: పట్టణంలోని శ్రీవేంకటేశ్వర మణికంఠ ఆలయంలో అన్నదాన ట్రస్టు ఏర్పాటుకు చొప్పదండికి చెందిన ఓరుగంటి వెంకట రమణాచారి రూ.18,118 విరాళం ప్రకటించారు. మేరకు ఆలయ చైర్మన్ బొడిగె వెంకటేశ్‌గౌడ్‌కు శుక్రవారం విరాళం అందించారు. భక్తుల అన్నదానానికి దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, దండె సత్యానందం, ఎన్నం మునీందర్, మునిగాల సుధాకర్‌గౌడ్, పొరండ్ల భాస్కర్, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.